క్లుప్తంగా

జీవాల పెంపకంలో జాగ్రత్తలు తప్పనిసరి

చీరాల టౌన్: పాడి పశువుల పెంపకంలో, జీవాల ఆరోగ్యం పట్ల పశుపోషకులు జాగ్రత్తగా ఉండటం వలన జీవాలకు సీజనల్ వ్యాధులు దరిచేరవని పశువైద్యులు పావని సూచించారు. గురువారం మండలంలోని ఈపురుపాలెం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 29 గేదెలకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, 26 గేదెలకు చూడి పరీక్షలు, 50 గొర్రెలకు నట్టల నివారణ మందులు, 18 దూడలకు, పాడి పశువులు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పశు వైద్యురాలు పావని మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం, పశువుల పెంపకం ముఖ్యమైనవన్నారు. పాడి పశువుల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవడంతో పాటుగా క్రమం తప్పకుండా చూడి పరీక్షలు చేయించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది, పశు పోషకులు పాల్గొన్నారు.

నేడు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

చీరాల రూరల్: ఒంగోలు హెచ్‌సీజీ ఎంఎన్ఆర్ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం చీరాల ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ ఆర్వీ రఘునందన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చీరాల, పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కోదండ రాముడికి తులసీ దళార్చన



తులసీ దళార్చన అలకంకరణలో కోదండ రాముడు

బల్లికురవ: ధనుర్మాసం పునరావస్తు నక్షత్రం మండలంలోని కొండాయపాలెం గ్రామంలోని కోదండ రాముడికి లక్షతులసీ దళాలతో గురువారం అర్చన చేపట్టారు. ఆలయ ధర్మకర్త కక్కెర ఆంజనేయులు ఆధ్వర్యంలో సీతాలక్ష్మణ సమేత కోదండరాముడికి అర్చకుడు జీ.మారుతి నరేష్ ఆధ్వర్యంలో పంచామృతాలతో అభిషేకం ఆంతిమం, చతుర్దశి కలశాభిషేకం చేపట్టారు. వేడుకల్లో గ్రామంతో పాటు పరిసర గ్రామాల్లోని భక్తులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కల్పలతారెడ్డి

మార్టూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఎమ్మెల్సీ కల్పలతా రెడ్డి ఆవిష్కరించారు. విజయవాడలోని ఆమె స్వగృహంలో 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆమె ఆవిష్కరించి ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పీ సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు పిచ్చయ్య, రాష్ట్ర కార్యదర్శి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌లో భాగంగా పథకాలపై అవగాహన



క్యాలెండర్ అందజేస్తున్న కో ఆర్డినేటర్

అద్దంకి రూరల్: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు వికసిత్ భారత్ కోఆర్డినేటర్ పోలవరపు అనుప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని బొమ్మనంపాడు, జార్లపాలెం గ్రామాల్లో సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ప్రజలకు ఆయుష్మాన్ భవ కార్డులు, కిసాన్ కార్డులు, క్యాలెండర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ విజయ్, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, ఉండవల్లి కృష్ణారావు, సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రతిభను గుర్తించేందుకే ఆడుదాం ఆంధ్రా



కారంచేడులో ఖోఖో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో లక్ష్మీనారాయణ



కొత్తపాలెంలో కబడ్డీని ప్రారంభిస్తున్న బ్రహ్మానందరెడ్డి

- ఉత్సాహంగా సాగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడలు
- పెద్ద ఎత్తున పాల్గొంటున్న యువత
- అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

కారంచేడు/యద్దనపూడి/చినగంజాం/మార్టూరు: గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకుల్లోని క్రీడా నైపుణ్యాలను, ప్రతిభను గుర్తించి వెలికి తీసేందుకే ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీవో పీ లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రం కారంచేడులో డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని యువతీ, యువకులకు పోటీతత్వంపై అవగాహన కల్పించారు. ఖోఖో, వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. పోటీల్లో యువతీ, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ షేక్ ఖాశీం, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో ఎన్ ప్రదీప్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించటమే లక్ష్యంగా ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మాజీ జిల్లా కమిటీ సభ్యుడు, మాజీ ఎంపీపీ ముప్పల రాంబాబు అన్నారు. గురువారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జాగర్లమూడిలో మూడో రోజు జరుగుతున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తనుబొద్దివారిపాలెం, మున్నంగివారిపాలెం సర్పంచ్‌లు మున్నంగి బసివిరెడ్డి, తనుబొద్ది వీరారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు శరత్, జెస్సీ, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్రా లక్ష్యం అని చినగంజాం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానంద రెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా కొత్తపాలెం పంచాయతీ పరిధిలో గురువారం కబడ్డీ ఆటను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మరింత రాణించాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆటను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ ఉన్నత పాఠశాల పీడీ జీ అంకమ్మరావు, కార్యదర్శి బాబురావు, ఎంపీటీ సీ రాంబాబు, రమేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం

జే.పంగులూరు: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో యువకులు అధిక సంఖ్యలో క్రీడలలో పాల్గొని తమ ప్రతిభను చాటుతున్నారు. మండల పరిధిలోని ముప్పవరం గ్రామంలో పీఆర్ఏఈ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పీఆర్ఏఈ రామ్‌కుమార్ మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఎంతో మంది క్రీడాకారులు తమ ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. ఆటల్లో క్రీడా స్ఫూర్తి కూడా ముఖ్యమని చెప్పారు. నియోజకవర్గ స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో క్రీడాకారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ముప్పవరంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న పీఆర్ఏఈ రామ్‌కుమార్



జాగర్లమూడిలో క్రీడాకారులకు బ్యాట్‌లు అందజేస్తున్న నాయకులు

ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలి



ఉపాధిహామీ ఏపీఓను ప్రశ్నిస్తున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి, సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి

చినగంజాం: అధికారులు ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి అన్నారు. చినగంజాం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల పరిషత్ ఆవరణలోని నిర్వహించారు. సమావేశంలో ప్రాథమిక ఆరోగ్యం, విద్య సాంఘిక సంక్షేమ శాఖ, నీటి పారుదల, కృష్ణా డెల్టా, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధి పనులు, అంగన్‌వాడీ, విద్యుత్ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, వైఎస్సార్ కేపీ, ఆర్టీసీ, గృహ నిర్మాణశాఖలపై అధికారులు అభివృద్ధి పనులు గురించి తెలియజేసి సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ సమీక్ష గురించి ఏపీవో మాట్లాడుతున్న సమయంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ తీర్మానాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా రాజకీయ నాయకుల సిఫారసుతో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతవరకు సమంజసమని సమావేశంలో ప్రశ్నించారు. మండలంలో ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యంపై విద్యాశాఖాధికారులు తనిఖీలు నిర్వహించి ఏర్పాటు చేయించాలన్నారు. కొత్తపాలెం పంచాయతీ ఇంజినీరింగ్ అసిస్టెంట్ గృహ నిర్మాణకోసం వినియోగించాల్సిన ఇసుకను అమ్మేసుకొని నిధులు దుర్వినియోగం చేయడంపై అందరికీ తెలిసిన విషయమని అతనిని వేరే మండలానికి బదిలీ కావడానికి రిలీవ్ ఉత్తర్వులు ఇవ్వడం సరైన విధానం కాదన్నారు. అతని దగ్గర నుంచి నగదు రికవరీ చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాలను తాకుతూ ప్రవహిస్తున్న రాజుబంగారు పాలెం చానల్ ఆక్రమణలకు గురైందని దానిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అధికారులను నిలదీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో కే స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎన్ వేణుగోపాలకృష్ణమూర్తి, వైద్యాధికారులు సాయిశ్రీ చరణ్, నాగేంద్రం, ఎంఈఓలు బీ అజయ్ బాబు, ఎన్ కోటేశ్వరరావు, నీటి పారుదల శాఖ పవన్, ఏపీఓ మహాలక్ష్మి, కరంటు ఏఈ గణ నారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కార్తీక్, సీసీ శ్రీను, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ జోసెఫ్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు,

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న నరసింహారెడ్డి

జే.పంగులూరు: క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలో గురువారం రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం అయ్యాయి. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకుడు, అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ పానెం హనిమిరెడ్డి సోదరుడు పానెం నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హజరై కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరకంగా దృఢంగా ఉండేనే మానసికంగా ధృడంగా ఉండగలమన్నారు. తల్లి దండ్రులు పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచి క్రీడా మైదానం దగ్గర చేయాలన్నారు. గత 8 సంవత్సరాలు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు అభినందిచారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచారం వింగ్ సభ్యులు జంపాని రవిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల నాయకుడు స్వయంపు హనుమంతురావు, సింగర కొండ మాజీ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు, అద్దంకి పట్టణ పార్టీ అధ్యక్షులు రాధాకృష్ణ, రేణింగవరం గ్రామ సర్పంచ్ హరిప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్ సురేష్, నాయకులు యల్లమందరావు, జజ్జర ఆనందరావు, భీమనాథం సుబ్బారెడ్డి,అజిల్,వందనం, దేవరాజు, యాకోబు, సోమయ్య, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

గణిత ప్రతిభ విజేతలకు బహుమతులు పంపిణీ



విజేతలకు బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం రత్నకుమారి, ఉపాధ్యాయులు

చినగంజాం: శ్రీనివాస రామానుజం జయంతి పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈనెల 20వ తేదీ చినగంజాం గణిత కాంప్లెక్స్ పరిధిలో చినగంజాం, వేటపాలెం, చీరాల, కారంచేడు, ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితంలో ప్రతిభ పరీక్ష నిర్వహించారు. పరీక్షకు సంబంధించి విజేతలకు గురువారం చినగంజాంలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం డీ రత్నకుమారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కాంప్లెక్స్ పరిధిలో.. ప్రథమ స్థానాల్లో ఏ బాలాజీ (చినగంజాం), కే భార్గవ్ (పందిళ్లపల్లి) నిలవగా వీరికి రూ.3 వేలు బహుమతి అందించారు. ద్వితీయ స్థానంలో వీ వంశీ (కడవకుదురు) రూ. 2 వేలు, తృతీయ స్థానంలో కే లక్ష్మీదీపక్ (చినగంజాం) రూ.1000 అందించారు. మండలాల వారీగా చినగంజాం మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ఏ బాలాజీ (చినగంజాం), ద్వితీయ స్థానం వీ వంశీ (కడవకుదురు), తృతీయ స్థానం కే లక్ష్మీదీపక్ (చినగంజాం) నిలిచారు.

వేటపాలెం మండలం..

ప్రథమ స్థానంలో భార్గవ్ (పందిళ్లపల్లి), ద్వితీయ స్థానాల్లో ఎం శ్యామల (పందిళ్లపల్లి), జీ జాబిలి (పందిళ్లపల్లి), తృతీయ స్థానం కేవీ సాయిచరణ్ (పందిళ్లపల్లి), కేవీ లక్ష్మీప్రియ (వేటపాలెం) నిలిచారు.

చీరాల మండలం..

ప్రథమ స్థానాల్లో టీ జయరాం (జాండ్రపేట), టీ మోక్షిక (ఈపూరుపాలెం), ద్వితీయ స్థానంలో ఎం పద్మశ్రీ (ఈపూరుపాలెం), తృతీయ స్థానాల్లో ఎస్ లక్ష్మి (ఈపూరుపాలెం), జీ ప్రవీణ్ (ఈపూరుపాలెం) నిలిచారు.

కారంచేడు మండలం..

ప్రథమ స్థానంలో టీ భవిత (స్వర్ణ), ద్వితీయ స్థానంలో ఏ గౌతమీ ప్రియ (స్వర్ణ), తృతీయ స్థానాల్లో పీ మానస (కుంకలమర్రు), ఆర్ నిఖిల్ బాబు (కుంకలమర్రు), బీ చరణ్ (కుంకలమర్రు) నిలిచారు. మండల స్థాయిలో ప్రథమ బహుమతికి రూ. 1000, రెండో స్థానం రూ.700, తృతీయ స్థానంలో నిలిచిన వారికి రూ.500 అందించారు. కార్యక్రమంలో చినగంజాం ఎంఈఓ బీ అజయ్ బాబు, ఆర్వీపాలెం హెచ్‌ఎం కాలేషావలి, పెద్దపల్లెపాలెం హెచ్‌ఎం ఏ ప్రసాద్, కడవకుదురు హెచ్‌ఎం కే రామారావు, ఏపీఎంఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు హరగోపాల్, కే శ్రీనివాసరావు, వీ ఫణి సత్యనారాయణ, నాలుగు మండలాల గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్తీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీసీఐసీ కన్వీనర్ ఇమ్మానియేల్

చీరాల అర్బన్: వినియోగదారుల వస్తువుల కల్తీలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ పి.లిల్లీ అన్నారు. గురువారం పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు తూనికలు, కొలతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సీహెచ్ రమణమ్మ అధ్యక్షత వహించారు. వస్తువుల కల్తీలు ఏ విధంగా జరుగుతున్నాయి, వాటిని ఎలా గుర్తించాలనే విషయాలపై లిల్లీ వివరించారు. ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు, డీసీఐసీ కన్వీనర్ దాసరి ఇమ్మానియేల్‌లు మాట్లాడుతూ వస్తువులు కొనుగోలు చేసే సమయంలో వాటి బరువు, ధరలను కచ్చితంగా చూడాలన్నారు. నిత్యజీవితంలో ప్రజలు వాడు పలు రకాల వస్తువుల్లో కల్తీలను ఎలా గుర్తించాలో వివరించారు. బంగారం హాల్‌మార్క్, 916 కేడీఎం మొదలైన వాటిల్లో జరిగే మోసాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ, అధ్యాపకులు వేళాంగిణి, మీనా, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో ఆమంచి జన్మదిన వేడుకలు



ఎర్రూరులో పుట్టినరోజు కేక్ కట్ చేస్తున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ జన్మదిన వేడుకలను అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆమంచి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నాయకులు ఆమంచికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరికీ అన్నదానం చేశారు, కార్యక్రమంలో నాయకులు కఠారి అప్పారావు, బండారు ప్రభాకరరావు, నాగేశ్వరరెడ్డి, అడపా సుధాకర్‌రెడ్డి, ముప్పాళ్ల రాఘవయ్య, డీ రామకృష్ణ, జే శివరాం ప్రసాద్, ఉప్పలపాటి అనిల్, మైలా నాగేశ్వరరావు, ఎన్ బలరాం, సన్నీ, బాగ్యారావు, తిరుమలేశ్వరరావు, టీ నాగమణి, జే అనిల్, ఏ హేమంత్, కే రమేష్, చిన్నయ్య, జే రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంకొల్లు స్థూపం సెంటర్‌లో పార్టీ వాణిజ్య విభాగం కన్వీనర్ చిన్ని పూర్ణారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. కార్యక్రమంలో అలపాటి నాని, కరి చలమయ్య, షంషుద్దీన్, అమ్మిశెట్టి శ్రీనివాసరావు, కేశవరావు, భీమవరం గోపి, సునీల్, సుభాని, సలీం, డోగిపర్తి అయ్యప్ప స్వామి, సీతారామయ్య, చింతల పాలెం అభిమానులు పాల్గొన్నారు. చినగంజాంలో అనాథ వృద్ధాశ్రమంలో ఆమంచి యూత్ పండ్లు, ఫలహారాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సోపర్ల రామ్, లక్ష్మణ్, కృష్ణారెడ్డి, రామారావు, తిరుపతిరావు, బలరాం, బాబు జేఏసీ కన్వీనర్ పఠాన్ సైదా, బాజీ, మౌలాలి, హనుమంతరావు, బాషా పాల్గొన్నారు.



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆమంచి యూత్ సభ్యులు

మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం



పుస్తకాలను హెచ్‌ఎంకు అందిస్తున్న సుధాకర్

అద్దంకి: విద్యార్థులు మహనీయుల జీవిత చరిత్రలను ఆదర్శంగా తీసుకుని ముదుకు సాగాలని పీజీఎన్ఫ్ కో ఆర్డినేటర్ ఈఎన్‌టీ వైద్యుడు సుధాకర్ అన్నారు. గురువారం ప్రకాశం గ్లోబల్ ఎన్ఆర్ఐ ఫోరం వారి సహకారంతో రూ.80 వేల విలువైన పుస్తకాలను మండలంలోని చక్రాయపాలెం, ధర్మవరం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి పుస్తకాలు, వీలుంటే విజ్ఞానాన్ని స్ఫూర్తిని ఇచ్చే ఇతర పుస్తకాలను చదవాలన్నారు. సెల్‌ఫోన్, టీవీ వాటికి వీలైనంత దూరంగా ఉండాలని చెప్పారు. సాహితీవేత్త అనీలకుమార సూరి వివిధ పద్యాలను చదివి వాటి అర్థాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో చక్రాయపాలెం హెచ్‌ఎంలు కేవీ శ్రీనివాసరావు, బీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఆర్చీ నిర్మాణానికి భూమిపూజ



భూమి పూజ చేస్తున్న ఎంపీపీ అంకమ్మరెడ్డి

చినగంజాం: మండల పరిషత్ భవన సముదాయం ఆర్చీ నిర్మాణానికి ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. సుమారు రూ 1.50 లక్షలతో నిర్మాణం జరుపుకుంటున్న ఆర్చీ నిర్మాణం కోసం శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి నిర్మాణం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే స్వరూపరాణి, ఈఓపీఆర్డీ ఎన్ వేణు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి, టీ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఎం రాంబాబు, కళ్యాణి నాగాంజనేయరెడ్డి, సర్పంచ్‌లు నక్కల కృష్ణ, వీ సాంబశివరావు, దేవరకొండ శ్రీనివాసరావు, శింగరకొండ, పీఆర్ఏఈ దాసు, కరెంటు ఏఈ గణ నారాయణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కార్తీక్, వైద్యాధికారి సాయి శ్రీ చరణ్, అంగన్‌వాడీ సూపర్ వైజర్‌లు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చర్యలు

తాళ్లూరు (ముండ్లమూరు): కంది పంట ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్నందున తప్పనిసరిగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ప్రసాదరావు సూచించారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాల్లో గురువారం ఆయన కంది పైరును పరిశీలించారు. ఈ సందర్భంగా పైరులో పురుగు ఉనికిని బట్టి క్లోరిపైరిపాస్ 2.5 మి.లీను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.


రేషన్ పంపిణీ బాధ్యత వలంటీర్‌దే



రేషన్ పాయింట్లను పరిశీలిస్తున్న తహశీల్దార్, ఎంపీడీవో

బల్లికురవ: జనవరి నుంచి జీపీఎస్ సిస్టంలో రేషన్ పంపిణీ బాధ్యతలు వలంటీర్లకు అప్పగిస్తున్నట్లు తహశీల్దార్ కె. రవిబాబు ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య చెప్పారు. గురువారం బల్లికురవలో రేషన్ పంపిణీ వాహనానికి సంబంధించి పాయింట్‌లను పరిశీలించారు. 50 గృహాలకు సేవలందిస్తున్న వలంటీర్‌లు బయోమెట్రిక్ ద్వారా రేషన్ పంపిణీ చేపడతారని, ఒక్కో వలంటీర్ 5 పాయింట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పంపిణీకి సంబంధించి పలు సూచనలు చేశారు. పంచాయతీ సెక్రటరీ షేక్ బాజీ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కృష్ణారెడ్డి, హెచ్‌ఎం

బల్లికురవ: విద్యార్థి దశలో పదో తరగతి ఫలితాలు అత్యంత కీలకమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బీవీ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం కొప్పరపాడు ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులు 33 మందికి బూచేపల్లి సుబ్బారెడ్డి, వెంకాయమ్మ, చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం బీ. శ్రీనివాసరావు మాట్లాడుతూ రెండు నెలలు కష్టపడటంతో పాటు ఇష్టపడి చదువుతూ అత్యుత్తమ ఫలితాలతో పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బీ. వెంకాయమ్మ, గురువయ్య, పీఎంసీ చైర్మన్ దమ్ము అంజయ్య, పూర్వ విద్యార్థి ఎస్‌కె జాన్‌బాషా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం, మర్గశిరమాసం, పునర్వసు నక్షత్రం విదియ తిథి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర గురువారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

అక్రమ మద్యం బాటిళ్లు స్వాధీనం

మార్టూరు: అక్రమంగా మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని మార్టూరు ఎస్సై ఎం శ్రీనివాసరావు గురువారం రాత్రి మండలంలోని కోలలపూడి గ్రామంలో అరెస్టు చేశారు. కోలలపూడి గ్రామానికి చెందిన తాత నరేంద్రబాబు ఇతర ప్రాంతాల నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తూ స్థానికంగా ఇక్కడ విక్రయిస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తమ సిబ్బందితో నరేంద్రబాబు నివాసంలో తనిఖీలు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన 150 ఎంఎల్ ఆరు బ్రాందీ బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకుని నరేంద్రబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.